ఘనంగా ఉగాది వేడుకలు



నకిరేకల్ : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు



నల్లగొండ టూటౌన్ : ఉగాది పురస్కారాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టూటౌన్: మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉగాది వేడుకలు నిర్వహించారు. పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి అందజేశారు. తిరుమల మానస వేణు సంగీత విభావరి, బాలు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. తెలుగు భాషా సాహిత్యంపై కృషి చేసిన కవులకు, కళాకారులకు భూపాల్ రెడ్డి ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్‌యాదవ్, బొర్ర సుధాకర్, జె వెంకటేశ్వర్లు, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య, కంచనపల్లి రవీందర్‌రావు, కొండూరు సత్యనారాయణ, వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, కరీం పాషా పాల్గొన్నారు.

కనగల్: ఉగాది వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రేణుకా ఎల్లమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆలయ సిబ్బంది జినుకుంట్ల చంద్రయ్య, కూసం ఉపేందర్‌రెడ్డి అర్చకులు చిలకమర్రి శ్రవణాచారి, గాదె మహేష్ పాల్గొన్నారు. అదేవిధంగా దర్వేశిపురం ఆలయంలో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణం విన్నారు.

తిప్పర్తి : ఉగాది పర్వదిన వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించుకున్నారు. తిప్పర్తి రామాలయంలో పంచాంగ శ్రవణం వినిపించారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ గుండా సత్యనారాయణ, కొండూరు శ్రీనివాస్, పాల్వాయి కరుణాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలో ఉగాది వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన స్వగృహంలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. పట్టణంలోని షిర్డీ సాయి బాబా, శివాలయం, కనకదుర్గ, వెంకటేశ్వరస్వామి, పద్మశాలీ భవన్, ఆఫీసర్స్ క్లబ్‌లలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆయా ఆలయాల్లో పండితులు లక్ష్మీనర్సింహశాస్త్రీ, పగిడిమర్రి వెంకటేశ్వర శర్మ, జిగురు లక్ష్మీనర్సింహమూర్తి పంచాంగాన్ని వినిపించారు. శివాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పంచాంగ శ్రవణం పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ శివాలయం, కనకదుర్గ, వేంకటేశ్వర, సాయి ఆలయాల చైర్మన్‌లు ఉప్పల రమేష్, బ్రహ్మదేవర పద్మావతి, గుండా వెంకటయ్య, వనమా వెంకటేశ్వర్లు ఉన్నారు.

చిట్యాల: మండలవ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలను ప్రజలు నిర్వహించుకున్నారు. ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఉగాది పర్వదినం సందర్భంగా చిట్యాల పట్టణంలోని శివాలయంలో ఆలయ అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం పొందిన వాసుదేవశర్మను పట్టణ ప్రజలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో శివాలయ, కనకదుర్గ ఆలయాల చైర్మన్లు రంగా వెంకటేశ్వర్లు, మారగోని ఆంజనేయులు, ఏఎంసీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్యగౌడ్, తేరటుపల్లి హన్మంతు, వేలుపల్లి రమేష్, బాదం భిక్షపతి, లింగయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఉగాది వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో పూజారి కొటారు సత్యనారాయణ శర్మ, శివాంజనేయస్వామి ఆలయంలో పూజారి పెండ్యాల శివప్రసాద్ పంచాంగం చదివి వినిపించారు.

నార్కట్‌పల్లి : ఉగాది పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుడు జానకిరామశర్మ, చెర్వుగట్టు ఆలయంలో పోతులపాటి రామలింగేశ్వరశర్మ ప్రజలకు పంచాంగ శ్రవణం వినిపించారు. నార్కట్‌పల్లి శ్రీవారిజాల వేణుగోపాలస్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. వేడుకల్లో నార్కట్‌పల్లి శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, గోపాలయపల్లి ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, దుబ్బాక శ్రీధర్, కన్నెబోయిన నరసింహ, మెడబోయిన శ్రీనివాస్, రామలింగం, శివ, రమేష్, నాగరాజు, విశ్వరూపచారి, తిరుమలేష్ ఉన్నారు.

కేతేపల్లి : మండల వ్యాప్తంగా ప్రజలు ఆదివారం ఉగాది వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఇనుపాములు, కేతేపల్లి, కొర్లపహాడ్ ఆలయాల్లో పూజారులు శ్రీనివాసశాస్త్రి, వేణు శర్మ రాశి ఫలాలను చదివి వినిపించారు.



కనగల్: పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు

శాలిగౌరారం: ఉగాది వేడుకలు మండలవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్తలు శేషభట్టర్ రత్నమాచార్యులు, నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యులు, గ్రామ పురోహితుడు రామడుగు వెంకటరామశర్మ నేతృత్వంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. వేడుకల్లో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూతాటి సోములు, తాందారు సత్తయ్య, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు బట్ట హరితవీరబాబు, జోగు సైదమ్మశ్రీనివాసులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: మండల వ్యాప్తంగా ప్రజలు ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. మునుగోడు పట్టణంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ నాయకులు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

చండూరు : మండలంలో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయం, చండూరులోని మార్కండేయ, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పంచాంగం చదివి వినిపించారు. మార్కండేయ ఆలయంలో పంచాంగ శ్రవణంలో ఆలయ కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, మాజీ చైర్మన్ పులిపాటి ప్రసన్న, కర్నాటి లక్ష్మయ్య, భిక్షమయ్య పాల్గొన్నారు.

నాంపల్లి : ఉగాది పండుగను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు.

మర్రిగూడ : ఉగాది పండుగను మండలవ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకుడు చెరుకు శ్రీరామ్ గౌడ్ ఉగాది పచ్చడిని ప్రజలకు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీమహాలక్ష్మీ మీసేవ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద సామాజిక కార్యకర్త కొడాలి వెంకట్‌రెడ్డి ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.



కట్టంగూర్ : శివాంజనేయస్వామి ఆలయంలో పంచాంగం వినిపిస్తున్న అర్చకుడు



కేతేపల్లి : శివాలయంలో పంచాంగం వింటున్న గ్రామస్తులు



పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



నల్లగొండలోని పెన్షనర్స్ భవన్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి



నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో రోగుల సహాయకులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న వికాస తరంగిణి సభ్యులు



నార్కట్‌పల్లి : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు



చండూరు : మార్కండేయ స్వామి ఆలయంలో పంచాంగం వింటున్న గ్రామస్తులు



శాలిగౌరారంలో..



చిట్యాల: పెద్దకాపర్తిలో పూజలో పాల్గొన్న గ్రామస్తులు



తిప్పర్తి : రామాలయంలో..



నాంపల్లి: పంచాంగం వినిపిస్తున్న పూజారి



మునుగోడు : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నకిరేకల్ : సాయి మందిరంలో..



మర్రిగూడ : ఉగాది పచ్చడి పంచుతున్న చెరుకు శ్రీరామ్‌గౌడ్

క్లుప్తంగా

ముందస్తు అరెస్టులు

చిట్యాల: హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో చిట్యాలలో ఆదివారం సీపీఎం, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులను స్థానిక పోలీసులు ముందుస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయినవారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



పాండు, అధ్యక్షుడు
హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి

నకిరేకల్ : యాదవ సంఘం నూతన కమిటీని నకిరేకల్ పట్టణంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏశబోయిన పాండు, ఉపాధ్యక్షుడిగా కదిరె సైదులు, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల హరికృష్ణ, జాయింట్ సెక్రటరీగా ఏశబోయిన వెంకట్, కోశాధికారిగా బొల్లం యశ్వంత్, కార్యవర్గ సభ్యులుగా జాల ఉపేందర్, ఎల్లంల శంకర్, ఏశబోయిన నవీన్, ఎల్లంల వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన శ్రీనివాస్, మట్టిపల్లి వీరు, గుండెబోయిన యాదగిరి, ఏర్పుల వెంకన్న, కదిరె వెంకన్న, సాయన్న, ఎల్లంల యాదయ్య, ఆరాల వెంకన్న, కదిరె రమేష్, గంట రామచంద్రు, ఆవుల పోల్‌రాజు, ముత్యాలు, కొండ అంజమ్మ, రమేష్, సాయన్న పాల్గొన్నారు.

ధ్రువపత్రాల జారీకి శ్రమిస్తున్న ఉద్యోగులు



ఆదివారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది

శాలిగౌరారం: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధిని కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకానికి ఏప్రిల్ 5 వ తేదీని చివరి గడువుగా ప్రకటించింది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. దీంతో నిరుద్యోగులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నారు. కానీ సర్వర్ మొరాయిస్తుండడంతో ధ్రువీకరణ పత్రాలు జారీ కావడంలేదు. దీంతో కార్యాలయంలో దరఖాస్తులు పేరుకుపోయాయి. దరఖాస్తుదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న శాలిగౌరారం తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఓ జూనియర్ అసిస్టెంట్, అటెండర్‌ను రాత్రి పూట విధుల్లో ఉంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఆదివారం రాత్రి కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని ‘సాక్షి’అడుగగా సర్వర్ పనిచేయకపోవడంతో రోజుకు 20 నుంచి 30 ధ్రువీకరణ పత్రాలు కూడా జారీ కావడంలేదని, రాత్రి సమయంలో సర్వర్ వేగంగా పనిచేస్తుండడంతో ఆన్‌లైన్‌లో నమోదు చేసి ధ్రువీకరణ పత్రాలను జారీ చేసేందుకు శ్రమిస్తున్నామన్నారు.

వృద్ధురాలి అప్పగింత

మిర్యాలగూడ టౌన్ : రెండు రోజుల క్రితం పట్టణంలోని న్యూ అమ్మ ఆస్పత్రి వద్ద ఉన్న పోలేపల్లి లక్ష్మమ్మ అనే వృద్ధురాలిని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ వాసవి క్లబ్ ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కర్ రావు సహకారంతో అవంతిపురం వృద్ధాశ్రమంలో చేర్పించారు. విషయం తెలుసుకున్న లక్ష్మమ్మ కుమార్తె నాగమణి హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వచ్చి మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించింది. విజయభాస్కర్‌రావు ఆశ్రమ నిర్వాహకుడు అనంతరెడ్డితో లక్ష్మమ్మను ఆమె కుమార్తె నాగమణికి అప్పగించారు.

నీటి కోసం జీవాల పాట్లు !



పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మంచి నీటి ట్యాంక్ వద్ద నల్లా నీరు తాగుతున్న మేక

మునుగోడు: వేసవిలో మూగజీవాలు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో కుంటల్లో నీటి జాడ కనిపించడం లేదు. గతంలో ప్రభుత్వం ప్రతి గ్రామ శివారులో నీటి తొట్లు నిర్మించి అందులో గ్రామ పంచాయతీ ద్వారా నల్లాలు ఏర్పాటు చేసి వాటిలో నిత్యం నీరు ఉండేలా చర్యలు తీసుకునేది. దీంతో మూగజీవాలు ఆ తొట్లలో నీరు తాగి దప్పిక తీర్చుకునేవి. ప్రస్తుతం నీటితొట్లు ధ్వంసమై వాటిలో నీరు నిల్వ చేయడం లేదు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మంచి నీటి ట్యాంక్ నల్లా తిప్పుకుని ఓ మేక దప్పిక తీర్చుకుంటూ కనిపించింది. ఈ దృశ్యాన్ని ‘సాక్షి’ కెమెరాలో బంధించింది.

పంచాంగం ఆవిష్కరణ



పంచాంగం ఆవిష్కరిస్తున్న అర్చకులు

శాలిగౌరారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ స్థానాచార్యులు డాక్టర్ శేషభట్టర్ లక్ష్మణమూర్తి రూపొందించిన పంచాంగాన్ని ఆదివారం గ్రామపెద్దల సమక్షంలో ఆవిష్కరించారు. దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటరామశర్మ, సింగిల్ విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పంచాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, దూప దీప నైవేద్య అర్చక సంఘం మండల ప్రతినిధులు శేషభట్టర్ రత్నమాచార్యులు, నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

నకిరేకల్ : మండలంలోని తాటికల్ లయన్స్ వృద్ధాశ్రమంలో లయన్స్ నవ్య క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చందా వెంకటమ్మ కుమారుడు రామ్మూర్తి అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ నవ్య అధ్యక్షురాలు రమాదేవి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రకాష్‌రావు, ట్రస్ట్ అధ్యక్షుడు రాంమోహన్‌రావు, యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : పట్టణంలోని పన్నాలగూడెం మూలమలుపు వద్ద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండాకాలంలో చలివేంద్రాలు బాటసారులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, సెంటర్ దాత అజీం, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వేదిక ప్రతినిధులు గంగాధర భద్రయ్య, శంకర్, వంటిపాక నగేష్, కోకిల, చల్లోజు శ్రీనివాస్, విజయలక్ష్మీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత

నల్లగొండ: రంజాన్ మాసం సందర్భంగా నల్లగొండలోని లారీ ట్రాన్స్‌పోర్టులో పనిచేసే ముస్లిం డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర కార్మికులకు ఆదివారం కె.వెంకటరమణ రంజాన్ తోఫా అందించారు. బాస్మతి బియ్యం, కిరాణ సామగ్రి, డ్రైఫ్రూట్స్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రమోద సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

చిట్యాల: పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయం ఆవరణలో ఉగాది పర్వదినం సందర్భంగా ప్రమోద సాహితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు తమ కవితలను వినిపించారు. అనంతరం ఉగాది పురస్కారాలకు ఎంపికైన డాక్టర్ సాగర్ల సత్తయ్య, పాటి మోహన్‌రెడ్డి, సర్దార్ బహదూర్ సింగ్, మిర్యాల ప్రకాష్‌లను ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, రిటైర్డ్ జడ్జి కుకుడాల లక్ష్మణ్ శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ప్రమోద సాహితి అధ్యక్షుడు కందిమళ్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కవి సమ్మేళనంలో ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, సాహితి సమితి ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, గౌరవ సలహాదారులు కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, వనమా వెంకటేశ్వర్లు, సిలివేరు నర్సింహ, దాసరి శ్రీరాములు, యాదగిరి పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

నల్లగొండ: రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం నల్లగొండలోని మూర్తి కాన్సెప్ట్ స్కూల్‌లో కరస్పాండెంట్ వహీద్ అలీ నివాసంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు మహ్మద్ ఇబ్రహీం, రామకృష్ణ, ఖాజా, అజ్మత్ ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని నూర్ మసీద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు యూసఫ్, రషీద్ మౌలానా, జానీ, మాజీద్, పర్వేజ్, హఫీజ్, రషీద్, ఇబ్రహిం జాకీర్, గౌస్ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, పందిరి సతీష్, చనగాని రాజశేఖర్, మహేష్, వంటిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు



నకిరేకల్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న దైద రవీందర్

ముందుకు సాగని రోడ్డు విస్తరణ



మునుగోడు గ్రామ శివారులోని చౌటుప్పల్ రోడ్డులో అసంపూర్తిగా నిర్మించిన మురికి కాల్వ

- ఐదు నెలల క్రితం నిధులు మంజూరు
- స్వచ్ఛందంగా కట్టడాలు కూల్చివేసుకున్న దుకాణదారులు
- పనులు చేయించడంలో అధికారుల నిర్లక్ష్యం

మునుగోడు: నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో రోడ్డు విస్తరణ పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదు. ఐదు నెలల క్రితం ప్రారంభించిన పనులు మూడు అడుగులు ముందుకు, ఆరు అడుగులు వెనకకు అనే చందంగా కొనసాగుతున్నాయి. పేరుకే నియోజకవర్గ కేంద్రమైనా ప్రధాన కూడలిలో సరైన రోడ్లు, మురికి కాల్వలు, విద్యుత్ లైట్లు లేకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్అండ్‌బీ నుంచి రూ.27 కోట్ల నిధులను గత ఏడాది సెప్టెంబర్ మాసంలో మంజూరు చేయించారు. ఆ నిధులతో మునుగోడు గ్రామ శివారులోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి నల్లగొండ రోడ్డులోని వంతెన వరకు 66 ఫీట్ల వెడల్పుతో డబుల్ రోడ్డుతోపాటు రోడ్డుకు ఇరువైపులా మురికి కాల్వలు, ఫుట్‌పాత్, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు.

వర్షాలు వస్తే పనులు చేయడం కష్టం..

మునుగోడు పట్టణం అంతా నల్లమట్టి నేలతో పాటు అధికంగా చౌడు నేల కలిగి ఉంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా నీరు చాలా రోజులు నేలపై నిల్వ ఉంటుంది. ఆ సమయంలో రోడ్డు పనులు చేయడం కష్టం. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఇప్పుడు పనులు వేగంగా చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కానీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కేవలం గ్రామ శివారులో ముప్పై నుంచి నలభై మీటర్ల వరకు మాత్రమే మురికి కాల్వలు నిర్మించి వదిలేశాడు.

కట్టడాలను కూల్చివేసుకున్న దుకాణదారులు..

రోడ్డు విస్తరకు అడ్డుగా ఉన్న పలు కట్టడాలను యజమానులు స్వచ్ఛందంగా కూల్చివేసుకున్నారు. ఆర్అండ్‌బీ అధికారుల సూచనల ప్రకారం రోడ్డుకు మధ్యలో నుంచి 33 ఫీట్ల వెడల్పులో కొందరు వెనకకు జరగగా మరికొందరు మరో 5 ఫీట్లు వదిలి 38 అడుగుల వరకు వెనక్కి జరిగారు. కట్టడాలు కూల్చివేసుకుని దాదాపు నెలకుపైగా అయినా రోడ్డు విస్తరణ పనులు కొనసాగకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రం ప్రజలు కోరుతున్నారు.

పనులు వేగంగా చేయించాలి



ఎంతోకాలం తరువాత మునుగోడు పట్టణంలో రోడ్డు విస్తరణ చేపట్టడం చాలా సంతోషం. కానీ ఆ పనులు ఐదు నెలల క్రితం ప్రారంభించి నేటికీ కనీసం సగం వరకు కూడా చేపట్టలేదు. ఈ ఏడాది పనులు పూర్తికావడం కష్టమే అనిపిస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని పనులు వేగవంత చేసి పూర్తి చేయించాలి.

– మాదగోని నరేందర్‌గౌడ్, మునుగోడు

విద్యుత్ స్తంభాలు మార్చాల్సి ఉంది

రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలు రోడ్డుకు ఇరువైపులా చివర భాగంలో వేయాల్సి ఉంది. స్తంభాలను త్వరలో మార్చుతామని విద్యుత్ అధికారులు చెప్పారు. స్తంభాలు మార్చిన వెంటనే రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగిస్తాం. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ప్రహరీ గోడల నిర్మాణం కొనసాగుతోంది.

– శిరీష్ కుమార్, ఆర్అండ్‌బీ ఏఈ మునుగోడు